క్లుప్తంగా

పాల ఉత్పత్తుల ఆవిష్కరణ



పాల ఉత్పత్తులను ప్రారంభిస్తున్న చిన్నజీయర్ స్వామి

శంషాబాద్: కృష్ణా మిల్క్ యూనియన్ వారి విజయ పాల ఉత్పత్తులను మంగళవారం శ్రీరామనగరంలో చిన్నజీయర్ స్వామి ఆవిష్కరించారు. నాణ్యతతో వినియోగదారుల మన్నలను పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ పాలకవర్గ చైర్మన్ చలసాని ఆంజనేయులు, పాలకవర్గ సభ్యులు కొల్లి ఈశ్వరబాయి, సేల్స్ డీజీఎం దుద్దుకురి లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.

అత్తాపూర్‌లో పోలీసు కవాతు



అత్తాపూర్: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మంగళవారం సీఐఎస్ఎఫ్ పోలీసులు, అత్తాపూర్ పోలీసులు కవాతు నిర్వహించారు. అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చింతల్‌పేట్, సులేమాన్‌నగర్, వాదీ–ఇ–మహమూద్, అక్బర్ హిల్స్ తదితర ప్రాంతాల్లో పోలీసు కవాతు కొనసాగింది. ఎన్నికల సందర్భంగా ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్ రెడ్డి, అదనపు డీసీపీ రష్మీ పెరుమాల్, ఏసీపీ గంగాధర్, ఇన్‌స్పెక్టర్, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి మారుపేరు హైదరాబాద్



మాట్లాడుతున్న మాధవీలత

గోల్కొండ: పండుగల సందర్భంగా హైదరాబాద్‌లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుందని విరించి ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ మాధవిలత అన్నారు. సోమవారం రాత్రి గోల్కొండలో హిందూ సేవా సమాజ్ ఆధ్వర్యంలో జరిగిన దసరా సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడారు. దేశంలో హైదరాబాద్‌కు ఏ నగరం సాటిరాదని హిందూ ముస్లిం సోదరులు కలిసిమెలిసి ఉంటూ పండుగలు జరుపుకోవడం ఇక్కడ ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజు వస్తాద్, సర్దార్‌సింగ్, శోభాపాండే, బాలప్రసాద్‌తివారి, శ్రీకాంత్‌చారి పాల్గొన్నారు.

సిక్కుల ర్యాలీ..



అత్తాపూర్: దసరా పండుగ సందర్భంగా ప్రతి ఏటా సిక్కులు నిర్వహించే ర్యాలీ మంగళవారం అత్తాపూర్‌లో సాగింది. ఈ ర్యాలీలో సిక్కు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని విన్యాసాలను ప్రదర్శించారు. అత్తాపూర్‌లోని గురుద్వారా చేరుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిక్కుల ర్యాలీని పురస్కరించుకొని అత్తాపూర్ పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఏబీవీపీ ఆందోళన

రాయదుర్గం: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. చెన్నైలో జాతీయ పతాకానికి జరిగిన అవమానాన్ని నిరసిస్తూ సోమవారం రాత్రి ఆందోళన చేశారు. తమిళనాడు ప్రభుత్వం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్లకార్డులు పట్టుకొని, నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో పలువురు హెచ్‌సీయూ ఏబీవీపీ నాయకులు, సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

5న జీవన విద్యపై వర్క్‌షాప్

రాయదుర్గం: ట్రిపుల్‌ఐటీ హైదరాబాద్ ప్రాంగణంలో 'జీవన విద్య' అనే అంశంపై ఒకరోజు వర్క్‌షాప్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. నవంబర్ 5వ తేదీ ఉదయం 8 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. జీవితాన్ని ఆనందమైన, అర్థవంతమైన ప్రయాణంగా మార్చుకోవడానికి , సంతృప్తికరమైన జీవనంగా మార్చుకునేందుకు అవకాశం కల్పించేలా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం వాసు 9849285628, శ్రీనివాస్ 9948885111లో సంప్రదించాలని వారు కోరారు.



మణికొండలో.. కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నవదుర్గా నృత్యోత్సవం



ఖానాపూర్‌లో..



కోకాపేటలో ..

ఘనంగా దసరా ఉత్సవాలు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో సోమవారం దసరా పండుగను ప్రజలు ఆనందోత్సాహాల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహాలతో పాటు దేవాలయాల్లో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. బుద్వేల్, రాజేంద్రనగర్, శివరాంపల్లి, ఉప్పర్‌పల్లి, ఎర్రబొడ ప్రాంతాల్లో రావణ దహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మణికొండ : దసరా పండగ సందర్భంగా నిర్వహించే బతుకమ్మ, రావణ దహనం, జెండా ఆవిష్కరణలు, జమ్మిపూజలు, దుర్గామాత ప్రతిమల నిమజ్జనాలను ఘనంగా నిర్వహించారు. మణికొండ, నార్సింగి మున్సిపాలిటీల పరిధిలోని మణికొండ, పుప్పాలగూడ, నార్సింగి, మంచిరేవుల, కోకాపేట తదితర గ్రామాలలో రావణ దహనాలను ఘనంగా నిర్వహించారు. జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించిన అనంతరం రావణ దహనంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మణికొండ మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, పుప్పాలగూడలో మున్సిపల్ చైర్మన్ నరేందర్‌ముదిరాజ్, కోకాపేటలో కౌన్సిలర్ జి.శివారెడ్డిలు జెండాలను ఆవిష్కరించటంతో పాటు రావణ దహనాలను నిర్వహించారు. ఆయా గ్రామాలలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ ఉత్సవాలలో మహిళలు పెద్ద ఎత్తున ఆడి, పాడారు.



మణికొండ మర్రిచెట్టు సర్కిల్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన నాయకులు



బండ్లగూడలో.. ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



కిస్మత్‌పూర్‌లో.. కార్పొరేటర్ లంకల నిఖిలసంగారెడ్డి తదితరులు



చీరలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



యాదవమిత్ర కాలనీలో జమ్మి పూజల్లో పాల్గొన్న కాలనీవాసులు



మణికొండలో రావణ దహనంలో పాల్గొన్న వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు



మణికొండలో.. బతుకమ్మ ఉత్సవాలు



నార్సింగిలో.. వైస్ చైర్మన్ వెంకటేష్‌యాదవ్ తదితరులు



పుప్పాలగూడలో జెండాను ఆవిష్కరించిన మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్‌ముదిరాజ్



ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను సన్మానించిన మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ తదితరులు

శుభాకాంక్షలు

బండ్లగూడ: దసరా పండుగను పురస్కరించుకుని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మంగళవారం రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ తలారీ చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ మల్లేష్ ముదిరాజ్, వెంకటేష్ యాదవ్, నర్సింహ, వెంకటరెడ్డి, గోపాల్‌ముదిరాజ్, పాపయ్యయాదవ్, అంతారం నరేష్, సుమన్‌గౌడ్, మల్లేష్‌యాదవ్, కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, అస్లాంబిన్ సిద్దిఖి, ప్రవీణ్‌గౌడ్, ఖాజా, పాషా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష పుష్పార్చన

సాయిదత్త గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు



రాయదుర్గం: టెలికామ్‌నగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో రెండురోజుల ఉత్సవాలు మంగళవారంతో ముగిశాయి. సోమవారం ఉదయం షిర్డీ సాయిబాబాకు కాగడ హారతితో ఉత్సవాలు ఆరంభమయ్యాయి.అనంతరం పంచామృతాభిషేకం, అష్టోత్తరములు, విష్ణు సహస్రనామం, లలితా సహస్రనామం, సాయిగీత మాలిక, మధ్యాహ్నం హారతి, సాయి చాలీసా వంటి కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. రాత్రి ఆలయంలో భజన బృందంచే ప్రత్యేక భజనలను నిర్వహించారు. మంగళవారం లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు.

శేరిలింగంపల్లిలో అలయ్ బలయ్



కర్ణాటక కళాకారుల ప్రదర్శన

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లిలో విజయదశమిని పురస్కరించుకొని లేగల ఫ్యామిలీ ఆధ్వర్యంలో అలయ్ బలయ్ కార్యక్రమాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు. కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ లేగల వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు లింగంపల్లి విలేజ్ నుంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకొని జమ్మిచెట్టుకు పూజ చేశారు. యువకుల నృత్యాలు, కర్ణాటక కళాకారులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కార్యక్రమంలో లేగల కుటుంబ సభ్యులు నర్సింహారెడ్డి, రమేష్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, లింగంపల్లి విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ ప్రతినిధులు కె.ఎల్లేష్, దేవులపల్లి శ్రీనివాస్, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



అలయ్ బలయ్ కార్యక్రమంలో పాల్గొన్న లేగల కుటుంబ సభ్యులు

కాలనీల అభివృద్ధికి కృషి

గోల్కొండ: కాలనీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. మంగళవారం ఆయన టోలిచౌకీలో జరిగిన కాలనీల సంక్షేమ సంఘాల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాలనీలలో రోడ్లు, ఐమాస్ట్ లైట్ల ఏర్పాటు, అవసరమైన చోట వీడీ, సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. కాలనీ సంక్షేమ సంఘం వారు తన దృష్టికి తెచ్చిన సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. టోలిచౌకీ నదీమ్ కాలనీ, బాల్‌రెడ్డినగర్, విరాసత్ నగర్ తదితర కాలనీలలో బాక్స్ డ్రైనేజీను వేయడంతో ఈ కాలనీలకు వరద ముంపు తప్పిందని వివరించారు. నదీమ్ కాలనీకి శాశ్వతంగా వరద ముంపు తప్పించేందుకు శాతం చెరువు తూముకు మరమ్మతు చేశామన్నారు. అల్‌హస్‌నత్ కాలనీ, కాకతీయనగర్ కాలనీలలో ఉన్న పార్కులను అభివృద్ధి చేశామని ఎండీ లైన్స్‌లోని ఓవైసీ కమ్యూనిటీహాల్‌ను ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో నానల్‌నగర్ కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, నాయకులు బదరుద్దీన్, వజీఉజ్జమ పాల్గొన్నారు.

'ఇట్ ఈజ్ నాట్ జస్ట్' చిత్ర ప్రదర్శన



మాదాపూర్: చిత్ర కళాకారిణి సబిత లక్ష్మణన్ వేసిన చిత్రాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్‌గ్యాలరీలో ఏర్పాటు చేసిన ఇట్ ఈజ్ నాట్ జస్ట్ పేరిట నిర్వహిస్తున్న చిత్రప్రదర్శన సందేశాత్మంగా ఉందని కళాకారులు కొనియాడుతున్నారు. ఈనెల 29వ తేదీ వరకు నిర్వహించనున్న ఈ ప్రదర్శనలో 38 చిత్రాలు ప్రదర్శనలో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ప్రదర్శన ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.





నృత్య ప్రదర్శన

మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న ఆలిండియా శారీ మేళాలో భాగంగా మంగళవారం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శ్రీలత శిష్యబృందం కూచిపూడి నృత్యప్రదర్శన అలరించింది. ఇందులో గణపతి, సరస్వతి పూజ, మీనాక్షి పంచరత్న, తీరు తీరు జవరాల, రాజేశ్వరీ అష్టకం అంశాలను హరిత, శ్రీసంస్కృతి, ప్రవళ్లిక, నిగమ, కీర్తన, అన్విత, మరుషిక, మహతి, మనస్విలు ప్రదర్శించారు.



రోబోటిక్ లేజర్ క్యాటరాక్ట్ సర్జరీతో ప్రయోజనాలు



మాట్లాడుతున్న డాక్టర్ అల్తాఫ్ అక్బర్

గోల్కొండ: క్యాటరాక్ట్ సర్జరీలో అత్యాధునిక రోబోటిక్ లేజర్ క్యాటరాక్ట్ సర్జరీతో నొప్పి లేకుండానే కంటి శస్త్రచికిత్స చేయడం జరుగుతుందని మెహిదీపట్నంలోని అక్బర్ ఐ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ కంటి శస్త్రచికిత్స నిపుణుడు డాక్టర్ అల్తాఫ్ అక్బర్ అన్నారు. మంగళవారం మెహిదీపట్నంలో ఆయన రోబోటిక్ లేజర్ క్యాటరాక్ట్ సర్జరీ కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. కేవలం అరగంటలోనే ఈ క్యాటరాక్ట్ సర్జరీ పూర్తవుతుందని ఇది బ్లేడ్ ఫ్రీ విధానంలో జరిగే అత్యంత ఆధునికమైన రోబోటిక్ సర్జరీ అన్నారు. ప్రపంచంలోనే అత్యుత్తమ క్యాటలిస్ట్ ప్రిసిసన్ లేజర్ సిస్టమ్ ద్వారా ఇది జరుగుతుందని దీనికి తోడు ఆసుపత్రిలో లాసిక్ ట్రీట్‌మెంట్ కూడా ఉందని దీన్ని ద్వారా లేజర్ టెక్నాలజీ ద్వారా కంటి చూపును సరి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఫాకో అండ్ లాసిక్ సర్జన్ డాక్టర్ నాజీయా అఫ్రోజ్ తదితరులున్నారు.

చందానగర్‌లో రూ.28 లక్షలు సీజ్



చందానగర్‌లో డబ్బు సీజ్ చేసిన దృశ్యం



చందానగర్‌లో వాహనాలు తనిఖీ చేస్తున్న మాదాపూర్ అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి

హఫీజ్‌పేట్ : చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంగారం ట్రాఫిక్ సిగ్నల్ వద్ద రవికుమార్ అనే వ్యక్తి వాహనంలో 28 లక్షల 9వేల 519 రూపాయలు తరలిస్తుండగా ఎస్ఓటీ, చందానగర్ పోలీసులు గుర్తించారు. డబ్బుకు సంబంధించిన సరైన పత్రాలు చూపించకపోవడంతో సీజ్ చేసినట్లు తెలిపారు. అనంతరం సీజ్ చేసిన డబ్బును ఎన్నికల అధికారులకు అప్పగిస్తామని సీఐ పాలవెల్లి తెలిపారు.

ముమ్మర తనిఖీలు

మాదాపూర్ అడిషనల్ డీసీపీ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో చందానగర్ శ్రీదేవి థియేటర్, అమీన్‌పూర్ రోడ్డులో ఇన్‌స్పెక్టర్ పాలవెల్లి, ఎన్నికల అధికారులు, ప్రత్యేక టీంలతో కలిసి వాహన తనిఖీలు నిర్వహించారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహనాల తనిఖీ చేస్తున్నట్లు మాదాపూర్ డీసీపీ నర్సింహారెడ్డి పేర్కొన్నారు.